సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 22 మార్చి 2024 : పేజీలు 9

### కాంగ్రెస్ పార్లమెంట్
## అభ్యర్థుల ఖరారు

**సికింద్రాబాద్‌కు దానం, మల్కాజ్ గిరికి సునీత మహేందర్ రెడ్డి**





హైదరాబాద్, మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి లను ప్రకటించింది కాంగ్రెస్ అధిష్టానం.

### మోడీ మూడోసారి
## గెలవడం ఖాయం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మర్పల్లి మండలం కోటమర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి,నరసింహా రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను గర్వంగా తలెత్తుకొని మిగతా 2లో

### మల్కాజిగిరి అభివృద్ధి
## బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ
- త్రిముఖ పోరులో ఎప్పుడూ బిఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్యే కేపి. వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : దేశ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీల చరిత్రలను ఒకసారి గమనిస్తే ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసే నాయకుడు ఒక్కడులేని పార్టీ కాంగ్రెస్ అయితే, పదేళ్లలో పది ప్రభుత్వాలను కూల్చిన ఘనత బిజెపి పార్టీదేనని, ఎప్పుడూ తమ స్వార్థం కోసం పనిచేసే పార్టీలు జాతీయ పార్టీలైతే, ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, త్రిముఖ పోరులో ఎప్పుడూ బిఆర్ఎస్ దే విజయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ గండి మైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో మిగతా 2లో

## గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ గెలువు కోసం ప్రతి ఒక్కరు సైనికునిలా పని చెయ్యాలని కేంద్రమంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్స్, కార్పోరేటర్లు, కాంటెస్టెడ్ కార్పోరేటర్ల సమావేశానికి కిషన్ రెడ్డి, డా. లక్ష్మణ్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ... బిజెపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యు లు డా. లక్ష్మణ్ మాట్లాడుతూ ... బూత్ స్థాయిలో బిజెపికి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చెయ్యాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ బిజెపి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని గౌతమ్ రావు అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు మహేందర్, శ్యామ్ సుందర్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, దీపక్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇష్టారాజ్యంగా బోర్లు-
## వాల్టా చట్టానికి తూట్లు

**పట్టించుకోని అధికారులు**





హైదరాబాద్, మేజర్‌న్యూస్: అసలే వేసవి కాలం...భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటి పోతున్నాయి...ప్రజలు తాగునీటికోసం అల్లల్లాడే పరిస్థితి దాపురించింది. నల్లాల వద్ద అప్పుడే సిగపట్లు మొదలయ్యాయి. తాగునీటి గొడవలు పోలీస్‌స్టేషన్ల వరకు వెళుతున్నాయి. ఈ తరుణంలో రాష్ట్రంలో వాల్టా చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని, నీటి చౌర్యాన్ని అడ్డుకోవాలని, అనుమతులు లేని అక్రమ బోరబావుల తవ్వకాలను అరికట్టాలని స్వయంగా సంబంధిత మంత్రులే సెలవిస్తున్నారు. కానీ, గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం కొందరు ఈ నిబంధనలేవీ మిగతా 2లో

# స్టార్ మాలో మళ్ళీ వెలగనున్న కార్తీకదీపం

## ఇది నవ వసంతం !!






హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు తెలివిజన్ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం కార్తీకదీపం. స్టార్ మా సృాష్టించిన ఒక సంచలనం, ఒక ప్రభంజనం కార్తీకదీపం సీరియల్. భారతదేశ స్థాయిలో అద్భుతమైన రేటింగ్స్ సాధించి ఆశ్చర్యపరిచిన షో ఇది. సీరియల్ ప్రసారమయ్యే సమయానికి తెలుగు రాష్ట్రాల్లో, తెలుగు వారున్న ఇతర ప్రాంతాల్లో ఏ రోజూ మిస్ అవ్వకుండా టీవీల ముందుకు చేరి కథా కథనాలతో విపరీతంగా కనెక్ట్ అయ్యేలా ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసిన ధారావాహిక కార్తీకదీపం. అనుబంధాలు, ఆప్యాయతలు, అనురాగాలు ఎలా వుంటాయో.. అనుమానాలు, అవమానాలు, అపనిందలు ఎలాంటి పరిస్థితుల్ని తీసుకొస్తాయో. ..ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం జీవితాల్ని ఎలా మలుపు తిప్పుతాయో అద్భుతంగా చెప్పిన ఈ కథకి తెలుగువారు జేజేలు పలికారు.కార్తీకదీపం సీరియల్ లో పాత్రలు సంతోష పడితే తెలుగు లోగిళ్ళు ఆనందించాయి. ఆ పాత్రలు బాధపడితే వాళ్ళకంటే ఎక్కువగా కన్నీళ్లు పెట్టుకున్నారు. డాక్టర్ బాబు, దీప కేవలం బుల్లితెర పైన కనిపించే రెండు పాత్రలు మాత్రమే కాదు.. ప్రతి ఇంట్లో ఇద్దరు మనుషులు. అలాంటి కార్తీకదీపం సీరియల్ ఇప్పుడు మళ్ళీ స్టార్ మా లో రాబోతోంది. నిరుపమ్ (కార్తీక్): కార్తీక దీపం ఫస్ట్ సీజన్ – నెంబర్ వన్ సీరియల్. అప్పట్లో ప్రజాభిమానానికి కొలమానమైన బార్క్ – ఈ సీరియల్ తెలుగువాళ్లు ఎంతగానో ఇష్టపడి చూసిన సీరియల్ అని లెక్కల్లో తేల్చి చెప్పింది. జాతీయ స్థాయిలో – రిలేషన్షిప్స్, ఎమోషన్స్ ని అద్భుతంగా చూపించి, ఫామిలీ డ్రామాని గొప్పగా పండించిన మొట్టమొదటి తెలుగు సీరియల్ కార్తీక దీపం 1. ప్రేమి విశ్వనాథ్ (దీప): నేను ఎక్కువగా కన్నీళ్లు పెడతాను అని చాలామంది అన్నారు. నన్ను ఆశీర్వదించినవాళ్ళూ వున్నారు. ఇవాళ ఓ సారి వెనక్కి తిరిగి చూస్తే.. ఈ కార్తీక దీపం సీరియల్ ని మీకు ఎంతో ఇష్టమైన సీరియల్ గా మార్చిన ప్రతి క్షణాన్ని, ప్రతి జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటున్నాను. విన్న కథో, చూసిన కథో, పరిచయమైన మనుషుల ఇళ్లలో జరిగిన కథో అనిపించేలా కార్తీక దీపం స్టార్ మా నుంచి వినూత్నమైన ప్రయత్నం. విభిన్నమైన కథతో, మరింత బలమైన కథనంతో భావోద్వేగాల సమ్మేళనంగా కార్తీకదీపం తెలుగు ప్రేక్షకుల్ని అలరించబోతోంది. ఇది నవ వసంతం అనే టాగ్ లైన్ తో ముస్తాబవుతున్న ఈ ధారావాహిక దీపని, డాక్టర్ బాబు ని భిన్నమైన పాత్రలలో పరిచయం చేయబోతోంది. పాత్రల మధ్య సంఘర్షణ, ప్రతి పాత్రకీ ఒక స్పష్టమైన ముద్ర, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడని మనస్తత్వం, నమ్మిన విలువలకు కట్టుబడే బలమైన వైఖరి..ఈ సరికొత్త కార్తీకదీపాన్ని మరికొత్తగా వెలిగించబోతున్నాయి. స్టార్ మా లో కార్తీక దీపం 2 ప్రచార చిత్రాలు (ప్రోమోలు) ప్రసారమైనప్పటి నుంచి.. రాబోతున్న ధారావాహిక వేరే కథతో వస్తోందన్న విషయం ప్రేక్షకులకు స్పష్టమైంది. కానీ అసలు ప్రధానమైన రెండు పాత్రలు, దీప పాత్రకు వున్న అమ్మాయి, ఈ ముగ్గురి మధ్య జరిగిన సంభాషణలు ఎన్నో ప్రశ్నలను లేవదీసింది. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబోతోంది కార్తీక దీపం 2. మీ అభిమాన సీరియల్ కార్తీక దీపం 2 మీకెంతో ప్రియమైన స్టార్ మా లో మర్చి 25న ప్రారంభం అవుతుంది. ప్రతివారం సోమవారం నుంచి శనివారం వరకు రాత్ర 8 గంటలకు మీ కుటుంబం అంతా కలిసి చూడండి.

# ఇంజినీర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

**వార్డ్ నెంబర్ 3 పైగా ప్యాలెస్ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకుని బోర్డు ఇంజనీర్లు జిప్లస్ 2 పర్మిషన్ తీసుకొని జిప్లస్ 4 నిర్మాణాలు**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; చూసి చూడనట్టుగా అధికారుల నిర్లక్ష్యం చూపిస్తున్నారని స్థానిక ప్రజలు, ఆరోపిస్తున్నారు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేద్దామని అధికారులకు ఫోన్ చేస్తే కూడా ఏ విధమైన సమాధానం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు బిల్డింగ్ యాజమానికి నిలదీస్తే ఎవరెవరికి ఏం చేయాలో మేము చేసిన మని అధికారులకు ఆర్థిక సహాయం చేసిన మని ఎవరు కూడా మా బిల్డింగ్ పైన ఏదేమైనా చర్యలు కూడా తీసుకోరు అని మీరు మీ పని చేయండి అని భవన నిర్మాణదారుడు దురుసు సమాధానం ఇకనైనా సీఈఓ మధుకర్ నాయక్ దీనిపై దృాష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మోడీ మూడోసారి గెలవడం ఖాయం

**మొదటి పేజి తరువాయి :**అడుగుతున్న మోడీకి ఓటు వేయమని, ప్రతిపక్ష పార్టీలకు నాయకుని పేరు చెప్పి ఓటు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు..ఒకప్పుడు భారత దేశాన్ని చిన్నచూపు చూసిన దేశాలు ఇప్పుడు మన దేశ సాయం కోసం ఎదురు చూస్తున్నాయి అంటే అది మోడీ గారి సమర్థవంతమైన నాయకత్వం. గతంలో గా ఉన్నవుడు ఈ మండలానికి నా నిధుల నుంచి 40 లక్షలు కేటాయించిన.మళ్ళీ గెలిచి ఈ ప్రాంత అభివృాద్ధికి తోడ్పడతా అని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే .. రత్నం, జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, మోర్చా జిల్లా అధ్యక్షులు గాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి,శివరాజ్, .. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి,మండల అధ్యక్షులు రామేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ రాములు, బలరాం గౌడ్, సంతోష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, ప్రకాష్ రెడ్డి, రమేష్, మధుకర్, గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా బోర్లు- వాల్టా చట్టానికి తూట్లు

**మొదటి పేజి తరువాయి :** పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నగర నడిబొడ్డున ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడ, రహమత్‌నర్ తదితర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ఇటీవల ప్రభుత్వ అనుమతులు లేకుండా తమ ఇష్టారాజ్యంగా బోరుబావుల తవ్వకాలు చేపడుతున్నారు. అసలే ఓవైపు నీటికి కటకటగా ఉంటోంది. నల్లాల్లో రోజు విడిచి రోజు వచ్చే నీళ్లు సరిగ్గా రావడంలేదు...ట్యాంకర్ల ద్వారా అధికారులు ఆశించిన రీతిలో నీటిని సరఫరా చేయలేకపోతున్నారు. నల్లా నీటికోసం కొన్ని ప్రాంతాల్లో యుద్ధాలు మొదలయ్యాయి. ఇటీవలే వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో నీటి విషయమై మొదలైన గొడవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. ఈ తరుణంలో బోరుబావుల్లో నీళ్లు ఎండిపోతున్నాయి... దీనికి భూగర్భ జలాలు అడుగంటి పోతుండడమే కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఈ పరిస్థితిని అధిగమించడానికి అనుమతులు లేకుండా ఎవరూ బోర్లు వేయరాదని, ఈ విషయంలో ప్రభుత్వం వాల్టా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. కానీ కొందరు అధికారుల ఉదాశీనత వల్లో...'మరే కారణమో' తెలియదుగానీ, పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా అనుమతులు లేని బోరు బావుల తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ 'ఇ'-బ్లాకులో ఓ వ్యక్తి గురువారం అక్రమంగా బోర్‌వెల్ తవ్వకాలు చేపట్టాడు. ఇదే విషయమై స్థానికులు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా ఫలితం శూన్యం. ఈ విషయమై అధికారుల తీరుపట్ల స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ బోర్‌వెల్ గురించి సమాచారమిచ్చినా అధికారులు పట్టించుకోకపోవడమేమిటని వారు వాపోతున్నారు.

**చర్యలు తీసుకుంటాం...ఆర్ఐ విజయ్‌కుమార్.** ఈవిషయమై సంబంధిత ఖైరతాబాద్ తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా మధురానగర్ ఇ' బ్లాకులో గురువారం అనుమతి లేకుండా ఓ వ్యక్తి బోరువెల్ తవ్వకాలు చేపట్టినట్లు తమకు ఆలస్యంగా తెలిసిందని, శుక్రవారం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుని బోర్‌వెల్ తవ్వకాలను నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనప్పటికీ అక్రమ బోరుబావుల తవ్వకాల విషయంలో అధికారులు గట్టి చర్యలు చేపట్టి వాల్టా చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని, తద్వారా భూగర్భ జలాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మల్కాజిగిరి అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే కేపి. వివేకానంద పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో వ్యవహరించాల్సిన వ్యూహాలపై బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థాయిలో ఉందంటే దానికి కారణం పాలనపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఉన్న పాలనా దక్షత, అనుభవం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలపై, వారి అభ్యున్నతికై పాటుపడాలనే ఉత్సాహం, దూరదృాష్టి మాత్రమే గత పదెళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో నిలిపారన్నారు. బంగారు తెలంగాణగా మారుస్తే, ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ గద్దనెక్కిన కాంగ్రెస్ పాలకులు అభివృాద్ధిని గాలికి వదిలేసి వారి కుర్చీలు కాపాడుకోవడానికి ఐదేళ్ల కాలం పడుతుందే తప్పా అభివృాద్ధి చేసేది ఏమీ ఉండదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలను నమ్మి ప్రజలు కాస్త కన్ఫ్యూజ్ అయి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన, రికార్డు స్థాయి గెలువు మాత్రం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేరిట బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. స్థానిక నాయకులపై ఉన్న కాస్త అసంతృాప్తితోనే కొన్ని స్థానాలను కోల్పోయినా కెసిఆర్ పై ప్రజలకు ఎటువంటి కోపం లేదన్నారు. ఇక ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గత 20 ఏళ్ల కాలంలో బస్తీలు, కాలనీల్లో మధుర ట్రస్ట్ పేరుతో ఉచిత వైద్య శిబిరాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని ప్రజలకు సేవ చేసే నాయకుడే ప్రజలకు కావాలని, ఎన్నికలప్పుడు హెలికాప్టర్లలో వచ్చి హాయ్... బాయ్ చెప్పే నాయకులు అవసరం లేదన్నారు. స్థానికంగా మన నాయకుడు మనకు ఉన్నప్పుడే అభివృాద్ధి సాధ్యమన్నారు. కొడంగల్ లో ఓడి మల్కాజిగిరిలో గెలిచిన రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమి లేదని, హుజురాబాద్ లో ఓడిన ఈటెల మల్కాజిగిరిలో గెలిచినా చేసేది ఏమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

# జిల్లాలో 72.88 లీటర్ల అక్రమ మద్యం పట్టివేత

**: జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ):ఎన్నికల ప్రవర్తనా నియమావళి లో భాగంగా ఎన్ ఫోర్స్మెంట్ టీమ్స్ గురువారం 72.88 లీటర్ల అక్రమ లిక్కర్ ను, రూ.38,150/- విలువైన ఇతర వస్తువులు జప్తు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస తెలిపారు. పోలీస్, ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి.బృాఎందాలు క్షేత్ర స్థాయిలో 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం రూ.47,18,300/- నగదు, రూ.17,87,290/- ల విలువ గల ఇతర వస్తువులను పట్టుకున్నారని తెలిపారు. 177.29 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకోగా 19 మంది పై ప్రోహిబిషన్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నేడు నగదు, ఇతర వస్తువుల పై 6 ఫిర్యాదు లు రాగా పరిశీలించి పరిష్కరించారని, ఇప్పటి వరకు 25 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు.





# కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



## ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. గురువారం గ్రీన్ హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయంలో ఈనెల 24న మీర్పేట్ ఎస్ వై ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే సన్నాక సమావేశం కార్యక్రమంపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు అనుభవించి పార్టీ మారడం బాధాకరమన్నారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,
ఇంతవరకు రైతుబంధు ఇవ్వలేకపోయాడని అన్నారు.

కెసిఆర్ హాయంలో వేసిన 30000 ఉద్యోగ నోటిఫికేషన్ లను, తమ ప్రభుత్వమే నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చామనడం హాస్యాస్పదమన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు రామాచారి, కొండ్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, జగన్, వాజిద్ పటేల్,బాలు నాయక్, బుజ్జి బాయి, కల్పన, హేమ, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జనా రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జేఎన్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా . శాడగొండ కరుణాకర రెడ్డి మేనకోడలు అనూష రెడ్డి వివాహం అజిత్ రెడ్డితో ఈ నెల 17 న మియాపూర్ లోని విశ్వనాథ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఆ రోజు జానారెడ్డి అందుబాటులో లేని కారణంగా వివాహ మహోత్సవానికి హాజరు కాలేకపోయారు. గురువారం జగద్గిరిగుట్టలోని అనూష రెడ్డి స్వగృాఎహంలో వ్రతం నిర్వహింస్తున్న సందర్భంగా, ఈ వ్రాతనికి హాజరైన జనా రెడ్డి నూతన దంపతులు అనూష రెడ్డి, అజిత్ రెడ్డి లను ఆశీర్వదించి కుటుంబ సభ్యుల అందరితో కలువుగోలుగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో శాడగొండ కరుణాకర్ రెడ్డి, కరుణ దంపతులు, అనూష తల్లిదండ్రులు వెంకట లక్ష్మి, రాం రెడ్డి, సోదరుడు అనిల్ రెడ్డి, సోదరి అర్చన, కుటుంబ సభ్యులు రజిత మధుకర్ రెడ్డి, సునీత వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ఖ్యాతిని పెంచిన

# గొప్ప నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ

### - చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్లో కోటిపల్లి బుగ్గావురం, లింగంపల్లి,అన్నాసాగర్, బార్వాద్ గ్రామాలకు చెందిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన సుమారుగా 300 మంది నాయకులు చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొరుగు దేశాలకు ఏ అవసరం వచ్చిన వాళ్లకు గుర్తు వచ్చేది మొదటి పేరు భారత దేశం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగాకు కేవలం బిజెపి పార్టీకి మాత్రమే ఉంది. మోసపూరితమైన హామీలతో ఓట్లు అడిగే ప్రభుత్వాలకు మీ ఓటుతో బుద్ధి చెప్పండి. అమలు కాని హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 9 వేల కోట్లు సాయం చేయకుంటే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. వారసత్వ రాజకీయాలు దేశానికి ప్రమాదకరం. హిందువుల మీద దాడులు చేస్తే సహించేది లేదు సెక్యులరిజం పేరుమీద మైనారిటీలకు నజరనాలు, తోపాలు ఇచ్చి మెజారిటీ ఉన్న హిందువులను అవమాన పరుస్తున్నారు. కోటిపల్లి అందమైన గ్రామం, కాయా కింగ్ , బోటింగ్ ప్రాజెక్టు ద్వారా ప్రసిద్ధి చెందేలా చేసిన. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల వలన ఈ ప్రాంత అభివృాఎద్ధి ఆలస్యం అయింది ఖచ్చితంగా మళ్ళీ గెలిచిన తర్వాత కోటిపల్లి ప్రాజెక్టును అభివృాఎద్ధి చేస్తా. ఈ మధ్యనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు అనంతగిరి ప్రాజెక్టు అభివృాఎద్ధి కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. కోటిపల్లి మండల ఏర్పాటుకు నా కృాఎషి చానా ఉన్నది. నేను ఎంపీగా ఉన్నప్పుడు యూత్ క్లబ్స్ కట్టించిన. మళ్లీ ఎంపీగా గెలిచిన తర్వాత టూరిజం హబ్ గా తయారుచేసి ఈ ప్రాంత అభివృాఎద్ధికి తోడ్పడతా. కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే. రత్నం, మండల అధ్యక్షులు కృాఎష్ణ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, వికారాబాద్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గాలయ్య, జిల్లా కోశాధికారి సతీష్, పాండు గౌడ్, రాజు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పరి రమేష్, సందీప్ మరియు సీనియర్ నాయకులు మూడు గ్రామాల ప్రజలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్‌లో ఆగని మ(నీ)హమ్మద్ లీలలు

▶▶ డిప్యూటీ సిటీ ప్లానర్ అండదండలతో రెచ్చిపోతున్న టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ ▶▶ పత్రికల్లో వార్తలు నన్నేమి చేయలేవు ▶▶ అక్రమ నిర్మాణాల వద్ద భారీ మొత్తంలో మహామ్మద్ అక్రమ సంపాదన ▶▶ అక్రమ నిర్మాణదారుడు వద్ద నుండి లంచం వసూల్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ ▶▶ పై అధికారుల అండదండలు నాకు ఉన్నాయి అంటున్న మహామ్మద్ ▶▶ నేను ఎవరి మాట వినను... నాకు నచ్చింది నేను చేస్తాను ▶▶ మా సార్లే నాకు బలం అంటున్న మహమ్మద్ ▶▶ ఏ గల్లీ చూసిన మహమ్మదుడి లీలలే ▶▶ మహమ్మద్‌పై చర్యలకు నిర్లక్ష్యానికి ఆంతర్యం ఏమిటో ▶▶ అధికారులనే కొనే స్థాయిలో మహమ్మద్ అక్రమ సంపాదననా?



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో మ(నీ)హమ్మద్ లీలలు (ఆగడాలు) రోజురోజుకు మరింతగా పెరిగిపో తున్నాయి. పత్రికల్లో వార్తలు వచ్చిన... నా గూర్చి పై అధికారులకు ఫిర్యాదు చేసిన నన్ను ఎవరు ఏమి చేయలేరు... నాకు డిప్యూటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ అండదండలు మెండుగా ఉన్నాయని టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ మహమ్మద్ మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని మున్సిపల్ ప్లానర్లతో, అక్రమ నిర్మాణదారులతో చెప్పడం స్థానిక ప్రజలను ఆలోచనలకు గురిచేస్తుంది. పత్రికల్లో వార్తలు రాకముందు కన్న ప్రస్తుత తీరు ఇంకా దారుణంగా తయారైందని అక్రమ నిర్మాణదారుల వద్ద మా సార్ పంపించారు... లక్ష రూపాయలు ప్యాకేజీ కావాల్సిందే అంటూ యదేచ్ఛగా అడుగుతున్నారని ఓ భవన నిర్మాణ దారుడు మొరపెట్టుకున్నాడు. ఈ భవన నిర్మాణదారుడు వీడియోతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో మహమూద్ పై ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు.

★మహమ్మద్ లంచం తీసుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో హల్ చల్

అంతా నా ఇష్టం... నన్ను ఎవరు ఏమి చేయలేరు .... అని విర్రవీగుతున్న మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ లో ఒకే ఒక చైన్ మెన్ మహమ్మద్ ఓ అక్రమ నిర్మాణదారుడు వద్ద నుండి లంచం తీసుకుంటున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్నాయి. ఈ వీడియోలు డిప్యూటీ సిటీ ప్లానర్ దృాఎష్టికి వెళ్లినా కూడా మహమ్మద్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ఆంతర్యం ఏమిటో అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ గా ఉన్న మహమ్మద్ కు అదే టౌన్ ప్లానింగ్ లోని పై అధికారులను కొనే స్థాయిలో అక్రమ సంపాదన చేశారా అని టౌన్ ప్లానింగ్ లోనే సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు.

★మామూళ్లతో పై అధికారులను మభ్యపెడుతున్న చైన్ మెన్ మహమ్మద్

అక్రమ సంపాదన ధ్యేయంగా 80 గజాల స్థలంలో కట్టు కుంటున్న ఇళ్లను కూడా వదలకుండా ప్రతి గల్లిని కలియబెడుతూ ఉదయం నుండి సాయంత్రం 7 గంటల వరకు తమదైన శైలిలో అక్రమ నిర్మాణాల వద్ద భారీ మొత్తంలో లంచాలు వసూలు చేస్తున్న మహమ్మద్ లీలలు చెప్పుకుంటూ పోతే పత్రికల్లో వర్ణించలేనివి. ఈ టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ తనకు ఎవరితో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు పై అధికారులను మామూలు ఇచ్చి మేనేజ్ చేసుకుంటున్నారని టౌన్ ప్లానింగ్ సిబ్బందే చర్చించుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా ఈ మహమ్మద్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో ఆయన ఇచ్చే మామూళ్లకు దండం పెట్టి ఇంకా అక్రమాలకు ఆజ్యం పోస్తారో మల్కాజ్గిరి ప్రజలు వేచి చూడాల్సిందే?...

# ఘనంగా ఆత్మీయ సత్కారం...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ లను గురువారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కు జర్నలిస్టులు తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ యు జె అధ్యక్షులు శివ శంకర్ గౌడ్, ప్రింట్ , ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)
IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE AT MAHABUBNAGAR.
I.A.No. 647 of 2023
In
0.S.No. 38 of 2023
Between:
Mohammed Farooq and another
..Petitioners/plfs. And,
Jathan Raj Sony and others.
..Respondents/dfts.
To,
1. Jithender Raj Sony, s/o late Madan Raj Sony, 54 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.
2. Jinender Raj Sony, s/o late Madan Raj Sony, 61 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.
3. Vijay Raj Sony, s/o late Madan Raj Sony, 56 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.

Whereas the above named petitioners have made an application to this court for grant of temporary injunction. You are hereby warned to appear in this court in person or through advocate duly instructed on the 8th day of April 2024 at 10-30 A.M., to show cause against the application failing which the said application will be heard and determined exparte.
// ORDER OF THE COURT//
Issued by;
**K.Anil Kumar,**
Advocate,
Mahabubnagar.
Cell: 9440210439

NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)
IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE AT MAHABUBNAGAR.
I.A.No. 646 of 2023
In
0.S.No. 38 of 2023
Between:
Mohammed Farooq and another
..Petitioners/plfs.
And,
Jathan Raj Sony and others.
..Respondents/dfts.
To,
1. Jithender Raj Sony, s/o late Madan Raj Sony, 54 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.
2. Jinender Raj Sony, s/o late Madan Raj Sony, 61 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.
3. Vijay Raj Sony, s/o late Madan Raj Sony, 56 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.

Whereas the above named petitioners have made an application to this court for grant of temporary injunction. You are hereby warned to appear in this court in person or through advocate duly instructed on the 8th day of April 2024 at 10-30 A.M., to show cause against the application failing which the said application will be heard and determined exparte.
// ORDER OF THE COURT//
Issued by;
**K.Anil Kumar,**
Advocate,
Mahabubnagar.
Cell: 9440210439

SUMMONS FOR SETTLEMENT OF ISSUES [0. 5, Rr. 1, 5]
IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE AT MAHABUBNAGAR.
0.S.No. 38 of 2023
Between:
Mohammed Farooq and another.
..Plaintiffs.
And,
Jathan Raj Sony and others.
..Defendants.
To,
1. Jithender Raj Sony, s/o late Madan Raj Sony, 54 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad. 2. Jinender Raj Sony, s/o late Madan Raj Sony, 61 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad. 3. Vijay Raj Sony, s/o late Madan Raj Sony, 56 years, o/c business r/o H.No.5-3-314, Zeera, Secunderabad.

Whereas the plaintiffs have instituted a suit against you for declaration etc. You are hereby summoned to appear in this court in person, or by a pleader duly instructed, and able to answer all material questions relating to suit, or who shall be accompanied by some person able to answer all such questions, on the 8th day of April' 2024 at 10-30 o'clock in the forenoon, to answer the claim; and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set off or counter claim, and where you rely on any other document whether n your possession or power or not, as evidence in support of your defence or claim for set off, or counter claim you shall enter such documents in a list to be annexed to the written statement. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.
// ORDER OF THE COURT//
Issued by;
**K.Anil Kumar,**
Advocate, Mahabubnagar.
Cell: 9440210439

# భూదాన్ యజ్ఞ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి

## - తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అన్యాక్రాంతమైన భూదాన భూములను రక్షించేందుకు, ఉన్న భూదాన భూములను పేదలకు పంపిణి చేసేందుకు భూదాన్ యజ్ఞ బోర్డు ను తక్షణమే ఏర్పాటు చేయాలనీ తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గాంధీ భవన్ లోని తెలంగాణ సర్వోదయ మండలి కార్యాలయంలో గురువారం తెలంగాణ సర్వోదయ మండలి రంగారెడ్డి జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు మండలి సీనియర్ నాయకులు భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఆర్. శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల విలువైన భూదాన్ భూములు బడా భూకబ్జాదారులు, మైహోం రామేశ్వరరావు, పళ్ళ రాజేశ్వర్ రెడ్డి వంటి భూబకాసురుల కోరల్లో చిక్కుకున్నాయని, భూదాన్ భూములను ప్రైవేట్ భూములుగా చూపించి ధరణి పోర్టల్ లో కి ఎక్కించారని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, గండిపేట్, మియాపూర్, మహేశ్వరం, కందుకూరు, రాజేంద్రనగర్, ఉప్పల్, ఘట్కేసర్ మండలాల్లోని కోట్లాది విలువైన వేల ఎకరాల భూదాన భూములు ఉన్నాయని, భూదాన భూములు కబ్జాల పాలవడంతోపాటు గత భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చట్టబద్ధత లేని పాత ప్రొసీడింగ్ తేదీలతో వందలాది ఎకరాలు కనుమరుగు చేసాడని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూదాన్ యజ్ఞ బోర్డును రద్దు చేసి, భూదాన భూముల కబ్జాలకు తెరలేపిందని పేర్కొన్నారు. 1951లో ఆచార్యా వినోబా భావే మొదటిసారి నల్గోండ జిల్లా, పోచంపల్లి గ్రామంలో ఎదిరె రామచంద్రరెడ్డి నుంచి భూదానంగా భూమిని తీసుకుని పేదలకు పంపిణీ చేశారని, ఈ భూములను రక్షించేందుకు 1965లో తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేశారని అయన గుర్తు చేసారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, జిల్లా లోని భూమి, ఇళ్ళు లేని పేద ప్రజలకు పంపిణి చేయాలనీ అయన కోరారు. ఇష్టారాజ్యంగా చట్టబద్ధత లేని పాత ప్రొసీడింగ్ లతో అవకతవకలకు పాల్పడ్డ బోర్డు మాజీ చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆర్. శంకర్ నాయక్ విజ్ఞప్తి చేసారు. తెలంగాణ సర్వోదయ మండలి రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక : అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా రమేష్, గోవిందమ్మ, కార్యదర్శిగా యాదమ్మ, సహాయ కార్యదర్శులుగా విజయ, పరశురాముడు ప్రత్యేక ప్రతినిధిగా భాస్కర్, కోశాధికారిగా పి.సూర్యం, లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మహాసభలో తెలంగాణ సర్వోదయ మండల్ రాష్ట్ర నాయకులు వై.గిరిప్రసాద్, మండలి సభ్యులు, జిల్లా నాయకులు యాదమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన స్టోన్ క్రషర్స్ అసోసియేషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ మంత్రి కోమటిరెడ్డి హామీతో సమ్మె విరమించినట్లు ప్రకటించింది. బంజారాహిల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నందిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మె విరమించి స్టోన్ క్రషర్స్ నేటి సాయంత్రం నుంచి తమ కార్యకలాపాల ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వపరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేనందున సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని మంత్రి చెప్పడంతోనే తాత్కాలికంగా సమ్మెను విరమించినట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం సమస్యలపై సమగ్రంగా చర్చించి పరిష్కరిస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని అన్నారు . తాము సమ్మె ప్రారంభించిన మొదటి రోజు నుంచే నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరించిన ప్రభుత్వం రెండు మూడు పర్యాయాలు తమతో మాట్లాడిందని చెప్పారు. సుమారు 20 వేల మందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సంస్థలపై వేధింపులు సరికావని తాము చెప్పడంతో సానుకూలంగా స్పందించిందని అన్నారు. నిర్మాణ రంగంలో కీలక భూమిక పోషిస్తున్న తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశాభావం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మోహన్ రెడ్డి,పభ్రాకర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి,వీరారెడ్డి,రాంరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నీటి యొక్క ప్రాముఖ్యత,ప్రకృతి ప్రసాదించిన నీటి వనరులను కలుషితం కాకుండా కాపాడుకోవడానికి,నీటిని పొదుపుగా వాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన గోడ పత్రికను హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ యస్ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజీవకోటి మనుగడకు గాలి తర్వాత జలమే అత్యవసరమైన ప్రకృతి వనరు అని అన్నారు. వర్షపు నీటిని చుక్కా చుక్కా ఒడిసి పట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి. వృథా చేయరాదు. ఈ సందర్భంగా అందరిచేత ' ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటాం. నీటిని వృథా చేయం. నీటి వనరులను కలుషితం కానీయం' అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ మారబోయిన సదానంద్ యాదవ్, సభ్యులు పాలం శ్రీను, వెంకటేశ్వర్లు, రఘునాథరావు, ..రావు, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోలాహలం మధ్యన స్నపన తిరుమంజనం



హైదరాబాద్, మార్చి 21, 2024: భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ శ్రీనివాసుని స్నపన తిరుమంజనం పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగినది. శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధన భట్టాచార్యుల పరివారంచే అపోలో హాస్పిటల్స్ ప్రాంగణంలో నిర్మితమైనఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 3వ పుష్కర, 36వ వార్షికోత్సవమహోత్సవం జరుగుచున్నాయి. నిత్య హోమం, తిరువీధి,స్వామివారి అభిషేకం తిలకించి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాలుపంచుకున్నారు. వేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. రేపు ఉదయం 10 గంటల నుండి భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కల్యాణమహోత్సవం జరుగును అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

## పేద విద్యార్థికి విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్ చేయూత

### గ్రూప్ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాల అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు పేద విద్యార్దులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్ తాజాగా గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పేద ప్రతిభా వంతుడైన విద్యార్థికి నక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా గ్రూప్ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. ఎంతో మంది పేద విద్యార్దులు ప్రతిభ ఉండి ఆర్ధిక స్థోమత లేక విద్యకు దూరమవుతున్నారని అలాంటి వారికి చేయూతనిచ్చి వారిని ఆదుకోవడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారనే సంలక్పలంతో నక్క ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్దులు, అభ్యర్దులకు తమ వంతు సహకారం అందస్తున్నట్లు ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బిసి స్టడీ సర్కిల్‌లో సివిల్ ఉచిత కోచింగ్ కోసం నిర్వహించిన పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించిన ఇరుగు పవన్ కళ్యాణ్ చదువుకు ఉపయోగపడే విధంగా 33 జిల్లాల సమగ్ర అట్లాస్, భారత భూగోళశాస్త్రం, తెలంగాణ జాగ్రఫి, భారత సామాజిక నిర్మాణ, సమస్యలు, ప్రభుత్వ విధానాలు ఇండియన్ జాగ్రఫీ, ప్రపంచ జాగ్రఫీ, తెలంగాణ జాగ్రఫీ, ఇండియన్ కానిస్టిట్యూషన్ ఆఫ్ పొలిటికల్, తెలంగాణ ఎకానమీ, ఇండియన్ ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ నాలెడ్జ్ తదితర ముఖ్యమైన పుస్తకాలను అందజేశానని ఆయన తెలిపారు. పుస్తకాలు అందుకున్న విద్యార్ది ఇరుగు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నక్క ఫౌండేషన్ వారి ద్వారా తాను గతంలో కూడా పుస్తకాలు అందుకొని పలు గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ కావడంతో పాటు మంచి ర్యాంకులు సాధించానని, ప్రస్తుతం వారి సహకారంతో గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అయి పరీక్షలలో రాణిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నేనుకష్టపడి చదివి నాలాంటి పేద విద్యార్దులకు తన వంతు సహాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతానన్నారు.

## శంకరపల్లి మున్సిపల్ బీజేపీ ఇంచార్జిగా వాసుదేవ్ కన్నా నియామకం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీజేపీ శంకరపల్లి సీనియర్ నాయకులు వాసు దేవ్ కన్నా ను శంకరపల్లి మున్సిపల్ బీజేపీ ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కె. ఎస్ . రత్నం నియామకపత్రాన్ని వాసుదేవ్ కన్నాకు అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

# రోడ్డు భద్రత - అవగాహనపై నిజాం కళాశాలలో సదస్సు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోనే ప్రాణాలు పదిలంగా ఉంటాయని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి గాండ్ల శంకర్ రాజు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ట్రాఫిక్ పోలీస్ – రోడ్డు రవాణా శాఖ లతో కలిసి నేషనల్ సర్వీస్ స్కీమ్( ఎన్ ఎస్ ఎస్) సంయుక్తంగా నిజాం కళాశాలలో గురువారం రోడ్డు భద్రత అవగాహన– ట్రాఫిక్ రూల్స్ అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా అధ్యక్షత వహించారు. సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి గాండ్ల శంకర్ రాజు మాట్లాడుతూ.... ట్రాఫిక్ రూల్స్ పాటించ కపోవడం వల్ల ప్రతి ఏటా వేలాదిమంది తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తికి ప్రాణం ఎంతో విలువైనదని, ప్రాణం విలువ తెలుసుకొని నియమ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తి మరణిస్తే వారి కుటుంబ సభ్యులు శోకంలో మునిగిపోతారనే విషయాన్ని గుర్తుంచుకో వాలన్నారు. కుటుంబ పోషణకు ఆధారమైన వ్యక్తి చనిపోతే వారి భార్యా , పిల్లలు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంద నే వెల్లడించారు. తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలను హరించకుండా ఉండాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోనే సాధ్యమవుతుందన్నారు. అలాగే ఆసుపత్రుల పాలు కాకుండా, అవస్థల పాలు కాకుండా ఉండాలంటే రోడ్డు భద్రతను అవగాహన చేసుకుని మసలుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై కొన్ని వీడియోలను , చిత్రాలను నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి గాండ్ల శంకర్ రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు చూపించారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ముఖ్యంగా యువతరం, విద్యార్థులు అవగాహన చేసుకుని ట్రాఫిక్ రూల్స్ పాటించాల న్నారు. అలాగే సమాజంలో ట్రాఫిక్ రూల్స్– రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఆయన విద్యార్థులను కోరారు. నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర కోఆర్డినేటర్ ఏ ఆర్ విజయ రావు మాట్లాడుతూ యువత, విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో యువత అత్యధికంగా మరణిస్తున్నారు అని ఈ మరణాల సంఖ్య తగ్గాలంటే యువత విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, ఆబిడ్స్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ రవి, ఎన్ఎస్ఎస్ నిజాం కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మంజుల, సుదర్శన్, స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పు ఎన్నికల ప్రచారాంశం కావాలి

## గీతం అతిథ్య ఉపన్యాసంలో అభిలషించిన ఐఐటీ బొంబాయి ప్రొఫెసర్ డి.పార్థసారథి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల వల్ల ప్రకృ్రాతిలో ప్రమాదకరమైన మార్పులు సంభవిస్తున్నాయని, అది ఎన్నికల ప్రచారాంశం కావాలని ఐఐటీ బొంబాయిలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ డి.పార్థసారథి అభిలషించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, ప్రజా సమూహాలు, ఎన్నికలు' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను, కష్టాలను ఎన్నికల సమస్యగా సాధారణ ప్రజలు ఎందుకు లేవనెత్తడం లేదో అర్థం చేసుకోవడానికి ఈ చర్చ కొనసాగించారు. యువతలో వాతావరణంపై అవగాహనను పెంచే సందర్భంలో వాతావరణ న్యాయం యొక్క అర్థం, ఆవశ్యకతపై డాక్టర్ పార్థసారథి అవగాహన కల్పించారు. ప్రపంచ సహకారం, ప్రాంతీయ ఒప్పందాలు, స్థానిక క్రియాశీలతను ప్రోత్సహించడంపై దృష్టి సారించే కొత్త విధానాన్ని ఆయన ప్రతిపాదించారు. ప్రస్తుతం నిపుణుల చర్చలు,శాస్త్రీయ చర్చలకు పరిమితమైన రోజువారీ సంభాషణలలో వాతావరణ మార్పులను భాగం చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.తొలుత, జీఎస్ఏహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోప్మాన్ జోస్ అతిథిని ఆహ్వానించి, సత్కరించారు .సోషియాలజీ విభాగం సమన్వయకర్త డాక్టర్ అవినాష్ అతిథి స్వాగతించగా,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రోమా భట్టాచార్య నందన సమర్పణ



చేశారు.సామాజిక, పర్యావరణ సమస్యలను ఎత్తిచూపి,సానుకూల మార్పును తీసుకురావడాని కి నిపుణులను ఒకచోట చేర్చి, ఆయా అంశాలపై చర్చలను జీఎస్ హెచ్ఎస్ నిర్వహిస్తోంది.

# ఘనంగా రెండవ రోజు శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయము 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ లోని శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం పుష్కర బ్రహోత్సవాలు సందర్భంగా రెండవ రోజు ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత, శ్రీ రమాలక్ష్మి అమ్మవార్లకు ధ్వజస్థంబానికి ధాన్యదివాస కార్యక్రమము మరియు శ్రీ మహా మృ్రాఎత్యుంజయ పాశుపత హోమము హారతి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారు ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు గారి ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ గార్ల పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరుగును. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మరియు దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్ఞేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, హరీష్ రెడ్డి, నిర్మలేష్ గుప్తా, హరి గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పోర్టర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఆర్టీసీకి, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ ఆర్టీసీ బస్టాండ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా డిమాండ్ చేశారు. నేడు టి ఎస్ ఆర్ టి సి లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జనరల్ బాడీ సమావేశం ఎంజీబీఎస్ లో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఎంజీబీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో మరియు ఇతర బస్టాండ్లలో ప్రయాణికుల సామగ్రిని బస్సులలో చేర్చుతూ నిత్యం ఆర్టీసీకి, ప్రజలకు సేవ చేస్తున్నటువంటి హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని.వీరికి ఆర్టీసీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని వారి సందర్భంగా కోరారు.గత ప్రభుత్వ మొండి వైఖరి వలన కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరగాల్సిన జీతాలు పెంచకుండా తగ్గించటం క్షమించరాని నేరమని వారు మండిపడ్డారు. రైల్వే రంగంలో ఉన్నటువంటి పోటర్స్కు ఇస్తున్నటువంటి సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ పోర్టర్స్ కూడా కల్పించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ రాష్ట ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్లలో పని చేయుచున్న పోర్టర్స్ కు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన పెంపు జరిగే విధంగా చూడాలని, వారికి రెస్ట్ రూములు, యూనిఫామ్ ఇతర సౌకర్యాలు ఆర్టీసీ యాజమాన్యం అందివ్వాలని డిమాండ్ చేశారు.అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి పోటర్స్ ఇలాంటి రక్షణ లేకుండా ఉంటున్నారని వారు తెలియజేశారు.ఆర్టీసీ పోర్టస్ సమస్యల కోసం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యంతో పోరాడి హక్కుల్ని సాధిస్తుందని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడ్డుపల్లి కిషన్, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జి దాసు, ప్రధాన కార్యదర్శి ఎండి కాసిం, జాయింట్ సెక్రెటరీ కే కొండయ్య, ట్రెజరర్ డి శ్రీను, ఏఐటీసీ నగర నాయకులు చెట్టుకింద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్‌టిఎస్‌ఒలో నాగోల్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల జరిగిన ఐ.ఎన్.టి.ఎస్.ఒ 2వ లెవల్ పరీక్షా ఫలితాలలో నాగోల్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి ప్రశంసలందుకున్నారు. ప్రథమ స్థానంలో ఒకరు, రెండవ స్థానంలో ఒకరు, మూడవ స్థానంలో ఒకరు, నాలుగవ స్థానంలో ముగ్గురు, ఐదవ స్థానంలో ఒకరు, ప్రత్యేక బహుమతులు ఐదు, కన్సోలేషన్ బహుమతులు 42, బంగారు పథకాలు 47, మెరిట్ సర్టిఫికెట్స్ 188 మంది అందుకొనగా మొత్తం 289 మంది విద్యార్థులు ప్రతిభ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.యం సతీష్ ముఖ్య అతిధిగా పాల్గొని ఐ.ఎన్.టి.ఎస్.ఒ విజేతలను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచే విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించే విధంగా శ్రీ చైతన్యంలో క్రమశిక్షణతో కూడిన విద్యభ్యాసం సాగుతుందన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో శ్రీ చైతన్య ఆధ్యాపక బృందం ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారికి ఇష్టమైన రంగాల్లో రాణించే విధంగా ఆధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల గోదాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం టి. సతీష్, ఆర్.ఐ.వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ కో ఆర్డినేటర్ సోమేశ్వరి, ప్రిన్సిపాల్ గోదాదేవి, డీన్ చైతన్య, ఎ.ఓ క్రాంతి బాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ శ్రీధర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# కోట్లాది రూపాయల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారుల అనుమతులు


## అధికారులు, ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : తుర్క చెరువు అక్రమాలపై, ఓపెన్ స్పేస్ ఉన్న స్థలాలకు 8విల్లాల పర్మిషన్లు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసలు వెంచర్లలో లేని ప్లాట్లకు, కన్జర్వేటివ్ జోన్లో ఉన్న వాటికి నిజాంపేట్, టౌన్ ప్లానింగ్ అధికారులు టీ ఎస్బి పాస్ ఇన్టెంట్ అనుమతులు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. 2022 సెప్టెంబర్లో సరైన అనుమతులు లేవంటూ కూల్చి వేసిన ప్రాంతంలోనే మళ్లీ విల్లాస్ నిర్మాణాలు ఏ విధంగా సక్రమము ఎలా అవుతాయని ప్రశ్నించారు. బిల్డర్ల ధనదాహం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ స్థలం, ఓపెన్ ప్లేస్లో వెలసిన ప్లాట్లకు అధికారులు అనుమతులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సహకారంతో అనుమతులు జారీ చేయడం, అక్రమ నిర్మాణాలు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది





రూపాయల స్థలానికి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఎలా జారీ చేశారన్నారు. జీ +1ఫ్లోర్ అనుమతులిస్తే జీ +2 నిర్మాణం ఎలా సాధ్యమైందన్నారు. గత మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారన్నారు. ఇలాంటి అక్రమాలపై భారతీయ జనతా పార్టీ, కాలనీ అసోసియేషన్ పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు శూన్యమన్నారు. స్ప్రింగ్ వ్యాలీ కాలనీ ఓపెన్ స్పేస్ కన్సర్వేటివ్ జోన్ నిషేధితల జాబితాలో ఉన్న కోట్లాది రూపాయల భూమి ఆక్రమణ అక్రమ రిజిస్ట్రేషన్, నిర్మాణాలపై పూర్తి స్థాయిల విచారణ జరిపి, అక్రమ ఎనిమిది విల్లాలను కూల్చివేసి, అధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అనుమతులను వెంటనే రద్దు చేసి, బిల్డర్ పై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిషన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముఖేష్, కాలనీ అధ్యక్షుడు శర్మ , నరోతం రెడ్డి, రాము, మరియు కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ అనే జర్నల్ ఆవిష్కరించిన, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వైద్య పరిజ్ఞా నాన్ని సహకారాన్ని పెంపొందించడంలో వీరి చొరవ ప్రశంశనీయమైనది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ .ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించడం లో అత్యాధునిక సదుపాయాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ వారి అనుభవజ్ఞు లైన డాక్టర్స్ చేసే కృాఎషికి ఆయన అభినందిచారు. ఈ ప్రయత్నంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృాఎష్ణ మాట్లాడుతూ,వైద్యరంగంలో మెడికవర్ హాస్పిటల్స్ చేస్తున్న పురోగతికి అభినందించి తన మద్దతు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగంలో ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో ,పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థులకు తాజా పురోగతులను అందించడం ఈ యొక్క జర్నల్ ప్రధాన ఉద్దేశం.తద్వారా వైద్యం యొక్క విద్యా భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని తెలిపారు.మెడికవర్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ జర్నల్ను ప్రారంభించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో జరుగుతున్న ఆవిష్కరణలు, పరిశోధన లను ప్రోత్సహించడానికి తీసుకు రావడానికి ఈ ప్రీమియర్ ప్లాట్ఫారమ్ను ప్రారంభించడం.వైద్య రంగంలో తాజా పురోగతుల ను పరిశోధకులు, కన్సల్టెంట్లు వైద్య విద్యార్థుల నుండి అందరికీ అందుబాటులో ఉంచడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎం జర్నల్ డిప్యూటీ ఎడిటర్ డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ రెడ్డి ఎడిటర్ ఇన్ చీఫ్ ,సీనియర్ కార్డియాలజిస్ట్, ఎలెక్ట్రోఫిషియోలోజిస్ట్ డాక్టర్ కుమార్ నారాయణ్ మెడికవర్ వైద్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుడమి తల్లి పచ్చదనం కోసం అడవి తల్లిని ఆరాధిద్దాం : వృక్షజీవి డా. మార్కండేయులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅడవులే మనకు రక్షణ, అడవులే మనకు సంపద, ప్రాణ వాయువు ఇచ్చి మన ఊపిరి నిలిపే అడవులను మనం కాపాడుకోవడమే అడవులకు మనం ఇచ్చే బహుమానం అని పర్యావరణ ప్రేమికులు, వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మార్కండేయులు గురువారం మొక్కలు నాటడంతో పాటు ఇబ్రాహింపట్నం అటవీ శాఖాధికారిని కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడడంతో పాటు వాటిని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. ఇప్పటికే తాను వివిధ సంస్థలని మోటివేట్ చేసి 50 లక్షలకు పైగా మొక్కలను నాటించానన్నారు. తన రెండు చేతులతో



ఇప్పటి వరకు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్రకృతిలో వస్తున్న పెను మార్పులు, గ్లోబల్ వార్మింగ్పై పోరాటానికి ఒకే ఒక్క ఆయుధం, ప్రకృతి కొరకు తమ పరిసరాలను మొక్కలతో పచ్చగా తీర్చి దిద్దుదామని సూచించారు. ప్రతి ఒక్కరికి గ్రీన్ ఛాలెంజ్ని సందించడం జరిగిందని, దీన్ని సాటి మానవునిగా మన ఆరోగ్య కరమైన భవిష్యత్తుకు బాటులు వేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు ప్రతి ఒక్కరిని కోరారు.

## 'ఉజ్వల' విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఉజ్వల సాంస్కృతిక సామాజక సేవా సంస్థ అధ్యక్షురాలు యం.లక్ష్మి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో వివిధ రంగాలకు చెందిన వారికి విశిష్టసేవా పురస్కారాలు ప్రదానం చేసారు. పద్మగోవర్ధన్‌రెడ్డి, పొన్నం అంజలి, సాయిపావని,సైదాబాద్ ఆనంద్, బడంగపేట్ శివాని,బోరబండ నందు -పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శశిశ్రీ,దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరయ్యారు. జర్నలిస్టు నూనె సతీశ్‌యాదవ్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వినతి



లైబ్రరీ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని గ్రంథాలయ ఉద్యోగసంఘాల నేత కొక్కుల దేవేందర్ కలసి వినతిపత్రం సమర్పించారు. పద్మశాలీ నేతలు కూడా ఈ సందర్భంగా సీఎం ను కలిసిన వారిలో ఉన్నారు. **-ముసీరాబాద్,మేజర్న్యూస్**

## బద్దం... నీ పద్ధతి మార్చుకో

- తెలంగాణ ఉద్యమకారులపైనే దాడి చేపిస్తావా
- సోషల్ మీడియాలో నా పైన బూతు పురాణాలు నీకు సమంజసమేనా
- నువ్వు ఒక తెలంగాణ ద్రోహివి
- బద్దం పరశురాము రెడ్డి పై నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్లో శేఖర్ గౌడ్ ఫిర్యాదు... కేసు నమోదు
- విలేకరుల సమావేశంలో బద్దం పరశురాం రెడ్డి పై ఆగ్రహానికి లోనైన శేఖర్ గౌడ్



మల్కాజిగిరి మేజర్ న్యూస్: బద్దం.... నీ పద్ధతి మార్చుకో... సోషల్ మీడియా సాక్షిగా తెలంగాణ ఉద్యమకారుడినైన నాపైన బూతు పురాణాలు వర్ణిస్తావా... అని మల్కాజిగిరి నియోజకవర్గం బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మదనాల శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం సోషల్ మీడియా సాక్షిగా 137 డివిజన్ గ్రూప్ లో శేఖర్ గౌడ్ ను బూతులతో ఆడియో రికార్డ్ ద్వారా తిట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుడునైన నాపైన ఒక పెద్ద మనిషి అయి ఉండి విచక్షణారహితంగా బూతు పురాణాలు వర్ణించడం ఎంతవరకు సమంజసమని బద్దం పరశురాం రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను రాష్ట్ర సాధన కోసం పోరాటం చేస్తున్న సమయంలో తెలంగాణ ద్రోహులతో బద్దం పరశురాం రెడ్డి రాళ్లతో కొట్టిపించానని తానే స్వయంగా ఆడియో రికార్డులు వివరించడం పట్ల నిజస్వరూపం బయటపడిందని మండిపడ్డారు. తెలంగాణ ద్రోహి పరశురాం రెడ్డి ఇలాంటి విచక్షణ రాహిత్యానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.బద్దం పరశురాం రెడ్డి పైన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కేసు నమోదు. తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ బద్దం పరుశురాం రెడ్డి పై నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో తమను విచక్షణారహితంగా తిట్టడం వివరిస్తూ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బద్దం పరశురాం రెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శేఖర్ గౌడ్ తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వడం ఖాయం

## ఎన్నికల తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అర్హులైన జర్నలిస్టుల ందరికీ ఏడాది లోవు ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత దీనిపై పూర్తి సమీక్ష జరిపి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ కి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పదేళ్లుగా జర్నలిస్టులు అన్యాయానికి గురయ్యారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కాని ఇండ్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను ఏకతాటిపై తీసుకువచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో ఎన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రేటర్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. పాత సొసైటీలతో పాటు కొన్ని కొత్తగా ఏర్పడిన సొసైటీలు కూడా ఉన్నాయని వివరించారు.తమ సొసైటీ 2008లో ఏర్పడిందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదావు నలభై ఏళ్ళకు పైబడి జర్నలిస్టుగా పని చేస్తున్న దాదావు 1200 మంది ప్రింట్,



ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని మంత్రికి తెలిపారు.జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలే తప్ప ఆ తర్వాత ఏ ప్రభుత్వం ఇవ్వలేదని సొసైటీ ప్రతినిధులు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## కంకణబద్ధులై బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలువుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృుఎషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ లు పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం మల్కాజ్ గిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి గండి మైసమ్మ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక నియోజికవర్గం బిఆర్ఎస్ నాయకులతో అభ్యర్థి పరిచయ సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువునకు కృుఎషి, అందుకు తగిన విధి విధానాలను, అదే విధంగా భారీ మెజారిటీ అందించి, అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, అది మనమందరి భాధ్యత అని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నియోజికవర్గం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లాలోని ఆయూష్ క్లీనిక్-పాలి క్లీనిక్ ఆసుపత్రులవారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి-డా.జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని ఆయూష్ క్లీనిక్,పాలి క్లీనిక్ ఆసుపత్రులవారు తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్‌ను చేయించుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. జె. వెంకటి బుధవారం జారీ చేసిన ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఆయూష్ క్లీనిక్కులు, పాలి క్లీనిక్కులు, ఆసుపత్రులుకూడ అల్లోపతి క్లీనిక్కులు,ఆసుపత్రుల మాదిరిగానే తప్పని సరిగ్గా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలనుంచి తగిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్. నెం.64,తేది 14-06-20224,తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్క్యాలర్ ఆర్.సి. నెం. ఎస్.పి.ఎల్./సిఈఏ/డిపిహెచ్ అండ్ ఎఫ్.డబ్ల్యు/2024 తేది 28-02-2024 ప్రకారం మేరకు ఆయూష్,అనగా ఆయుర్వేద,యోగా,యునానీ,సిద్ధ,హోమియో క్లీనిక్కులు,పాలీ క్లినిక్కులు,హాస్పిటల్స్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారినుంచి తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవల్సి ఉంటుందన్నారు. ఆయుర్వేద,యోగా,యునానీ,సిద్ధ హోమియో వైద్యంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లను తెలంగాణప్రభుత్వ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్,పాస్‌పోర్ట్ ఆఫీస్ వెనుక, సికింద్రాబాద్‌నందుగల ప్రభుత్వ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే క్లీనికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన చేసుకోడానికి తగిన అర్హులని ఆయన తెలిపారు. ఆ రిజిస్ట్రేషన సర్టిఫికేట్లు కలిగి ఉన్న వారు మాత్రమే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి రిజిస్ట్రేషన్లకోసం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. దరఖాస్తు ఫారంలో పేర్కొన్న అన్ని సర్టిఫికేట్లను జతపరిచి,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం,ప్యాట్నీ సికింద్రాబాద్, హైదరాబాద్ జిల్లానందు దరఖాస్తులు సమర్పించిన యెడల,10 పని రోజుల్లో ఆయా సెంటర్లకు తాత్కలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్టను జారీ చేస్తామని ఆయన తెలిపారు. తదుపరి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో తాము జారీ చేసిన సర్టిఫికేట్లను ప్రదర్శిస్తామని,అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం,హైదరాబాద్ జిల్లా నోటిసు బోర్డులో ఉంచుతామన్నారు. ఆయా క్లీనిక్సులు,పాలీ క్లీనిక్కులు, ఆసుపత్రులుపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 45 రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలని,ఫిర్యాదులు లేనట్లయిత 45 రోజుల్లో తనిఖీ బృందాలతో తనిఖీ చేయించి, నివేదిక అందిన తర్వాత పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ( ఐదు సంవత్సరాలకు ) సర్టిఫికేట్లు జారీ చేస్తామని డా. వెంకటి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి క్లినిక్,పాలీ క్లీనిక్కులు,హాస్పిటల్స్,డయాగ్నోస్టిక్ సెంటర్,ఆల్లోపతి కాని ఆయూష్ కాని తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన చేయించుకోవాలని, లేనిచో క్లీనికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డా. జె. వెంకటి హెచ్చరించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం నాయకులు నాగిల్లా బాలరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవాళని కోరారు.

## ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్ ల డిజైన్ తాత్వికతని అన్వేషించే బియాండ్ బ్లూప్రింట్స్ పాడ్కాస్ట్ సిరీస్ను ఆవిష్కరించిన డ్యూరోప్లై



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ప్లైవుడ్ సంస్థలలో ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన సంస్థ అయిన డ్యూరోప్లై పాడ్కాస్ట్ సిరీస్ బియాండ్ బ్లూప్రింట్స్ అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్ లు తమ ఉన్నతికి, తమ డిజైన్ తాత్వికతకు జీవం పోసే కారకాలకు సంబంధించిన అంశాలను ఇందులో పంచుకుంటారు. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా ఈ ప్రత్యేకమైన పాడ్కాస్ట్ సిరీస్కి హోస్ట్ గా ఉన్నారు. చాలా మంది భారతీయులు ప్రొఫెషనల్ ఇంటీరియర్ డిజైనర్, ఆర్కిటెక్ట్ డిజైన్ చేసిన ఇళ్లను పొందాలని కోరుకుం టున్నారు. ఈ అంశానికి పెరిగిపోతున్న డిమాండ్ ను ఇది పరిష్కరిస్తుంది. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ ప్రతి ఒ క్కరూ తమ వ్యక్తిగత శైలి, ప్రాధాన్యతలను ప్రతిబింబించేలా చక్కగా డిజైన్ చేయబడిన ఇంటిని పొందేందుకు అర్హులని మేం విశ్వసిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్స్'తో, ఇంటీరియర్ డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రపంచాన్ని మరింత సులభతరం చేయాలని, అందరికీ అర్థమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయాలని మేం భావి స్తున్నాం అని అన్నారు. పెరుగుతున్న సం పద, పెద్ద గృుఎహాల ట్రెండ్తో, ఎక్కువ మంది భారతీయులు ఇప్పుడు ఆర్కిటెక్ట్, ఇంటీరియర్ డిజైనర్ని నిమగ్నం చేయడానికి ఎంతవరకైనా వెళ్లాలనుకుంటున్నారు. వినూత్నత ఆధారిత కస్టమర్ సెంట్రిక్ కంపెనీగా మేం ప్రజలు అవసరంగా భావించే పరిష్కారాలను అందిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్' అనేది ఈ అవసరాన్ని పరిష్కరించడానికి, ఇంటి డిజైన్ను రూపొందించే సృుఎజనాత్మక మనస్సులోని మాటలను పొందడానికి రూపొందించబడింది.

## ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్, అల్లోపతి క్లినిక్, హాస్పిటల్స్, తప్పని సరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ, ఏంఎస్ నంబర్ 64, తేదీ 14-06-2024, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ-సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్క్యులర్ అర్సీ నంబర్, స్పెషల్/సిఈఏ/డిపిఎచ్ అండ్ ఎఫ్ డబ్ల్యూ/2024, తేదీ 28-02-2024 ప్రకారం ఆయుష్ అనగా ఆయుర్వేద,యోగ,యునాని, సిద్ధ,హోమియో క్లినిక్, పోలీక్లినిక్,హాస్పిటల్స్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి) నుండి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని

డా. వెంకటి తెలిపారు.ఆయుర్వేద,యోగ, యునాని,సిద్ధ,హోమియో వైద్యంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తెలంగాణ ప్రభుత్వ (బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్),పాస్ పోర్ట్ ఆఫీస్ వెనుక, సికింద్రాబాద్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొనడానికి అర్హులు అన్నారు. ఆ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కలిగి వున్నవారు మాత్రమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం లో పేర్కొన్న అన్ని సర్టిఫికెట్లను జతపరిచి, జిల్లావైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, హైదరాబాద్ జిల్లా,పాట్ని సికింద్రాబాద్ నందు దరఖాస్తులు సమర్పించిన యెడల,10 పని రోజులలో ఆయా సెంటర్స్ లకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను జారీ చేస్తామని, తదుపరి జిల్లా అధికారిక వెబ్సైట్.... అను వెబ్సైటు నందు జారీ చేసిన సర్టిఫికెట్లనుప్రదర్శిస్తామని తెలిపారు.అదే విదంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము,హైదరాబాద్ జిల్లా నోటీసు బోర్డులో ఉంచుతామని,ఆయా క్లినిక్స్ , పోలీక్లినిక్ లు,హాస్పిటల్స్ పై ఏమైనా పిర్యాదులు ఉన్నట్లయితే 45 రోజులలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి తెలియపర్చవలెనని, పిర్యాదులు లేనట్టయితే 45 రోజులలో తనిఖీ బృుఎందాలతో తనికీ చేయించి,నివేదిక అందిన తర్వాత పర్మనెంట్ రిజిస్ట్రేషన్ (5 సంవత్సరాలకు ) సర్టిఫికెట్లు జారీ చేస్తామని డా.వెంకటి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రతి క్లినిక్, పోలీక్లినిక్ ,హాస్పిటల్స్, దయాగ్నొస్టిక్ సెంటర్ అల్లోపతి కానీ ఆయుష్ కానీ తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డా. వెంకటి స్పష్టం చేశారు.

# భారతదేశ అభివృద్ధి, దేశ రక్షణ ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే సాధ్యం

## చేవెళ్ల మాజీ ఎంపి, బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భారతదేశ అభి వృద్ధి, దేశ రక్షణ ప్రధాని మోదీతోనే సాధ్యమని చేవెళ్ల మాజీ ఎంపి, బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గత పదేళ్లుగా దేశంలో చేపడుతున్న అభివృాఎద్ధికి ఆకర్షితులై, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని, శంకర్ పల్లి మండలం, సంకేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు దేవుని శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరి భద్రయ్య సాగర్, కంటెస్టెడ్ సర్పంచ్ సురేష్ సాగర్ ల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నంలు హాజరయ్యారు. వారితో పాటు సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రమేష్, మండల అధ్యక్షులు రాములు గౌడ్ గారు, కిసాన్ మోర్చ నాయకులు కృాఎష్ణా రెడ్డి, ఎన్. నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు దేవుని పరమేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు యు. నర్సింహులు, మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, మండల కార్యదర్శి ఉప్పరి వెంకటేశ్ సాగర్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు గాయత్రి , బూత్ అధ్యక్షులు మంగలి వెంకటేశ్, బీజేపీ కార్యదర్శి ఎం. వెంకటేష్, శ్రీశైలం, యు. నాగరాజు, ఎం. పరమేశ్, బీజేపీ సంకెపల్లీ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి, రత్నం తో కలిసి సంకేపల్లి గ్రామంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృాఎద్ధి ప్రధాని మోడీ తోనే సాధ్యమవుతుందని, దేశ ప్రగతిని చూసి నేడు ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నారు. నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత దేశ ప్రగతి ఎంతో మెరుగు పడిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధాన మంత్రి అయితే రాబోయే రోజుల్లో దేశం అభివృాఎద్ధి చెందిన దేశాల్లో ప్రపంచంలోనే 3వ స్థానంలో నిలుస్తుందని ఆయన ఘంటా పతంగా చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృాఎద్ధి చెందాలంటే అది బీజేపీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. తద్వారా నూతనంగా బీజేపీ లో చేరిన దేవుని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అభివృాఎద్ధిని చూసి తాము బీజేపీ లో చేరడం జరిగిందని, బీజేపీ పార్టీ బలోపేతానికి తాము నిరంతరం కృాషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం బీజేపీ పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ లు, కావలి వెంకటేష్, పత్తి సాయిలు, సత్యనారాయణ రెడ్డి, ఉప్పరి చిన్నరఘు, మాజీ వార్డు మెంబర్లు, రావిరాల రామయ్య, ఉబగుంట మల్లేష్, ఎం. మల్లేష్, వెన్నెల నర్సింహులు, డి. లక్ష్మయ్య , సీనియర్ నాయకులు తోకల శ్రీనివాస్, ఉప్పరి చంద్రయ్య, ఉప్పరి బాలయ్య, దారం గణేష్, రామకృాఎష్ణ, పత్తి నర్సింహులు, ఎం. సత్యనారాయణ, బందయ్య, బి.శ్రీనివాస్, లక్ష్మయ్య, యు.సాయిలు, యు. శ్రీనివాస్, పాల మల్లేష్, యు. పెంటయ్య, పెద్ద రఘు, ఉప్పరి రాజు, యు.నర్సింహులు, విక్రమ్ రెడ్డి, కె. చిన్న లక్ష్మయ్య, ఇ. నర్సింలు, వడ్ల శ్రీనివాస్, బి. సురేష్, ఉప్పరి మల్లేష్, ఎం. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వి. రమేష్ , ఇ.కృాఎష్ణ, జి. పరమేష్, రాజు, డి. బాబు, వి. లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీకాంత్, నితిన్, ప్రభాకర్, ఎన్. పరమేశ్, ఎన్. అనంత రాములు, అత్తెల్లి మల్లేశ్, వి. శ్రీనివాస్, జె. శివ, డి.అశోక్, కార్యకర్తలు, మహిళలు సుమారు 200 మంది బీజేపీ లో చేరారు.

# జర్నలిస్టులను ప్రోత్సహించడం గర్వించదగ్గది

## జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాలు అందించడం గర్వించదగ్గ విషయమని రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజలను కదిలించే మానవీయ కథనాలు అందించి రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బంజారాహిల్స్లోని మంత్రుల నివాస సముదాయంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం 2023-24 పోస్టర్ను గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. సోషల్ మీడియాలో కల్పిత సమాచారాలు, వదంతులు వ్యాపిస్తున్న తరుణంలో తెలంగాణలోని తెలుగు, ఉర్దూ ప్రింట్ మీడియా జర్నలిస్టులను ప్రోత్సహించడం అవసరమేనని చెప్పారు. భారీ నగదు బహుమతి ప్రకటించిన టీయూజేఎస్ కార్యక్రమాలకు తమవంతు సహకారం కూడా అందిస్తామన్నారు. పాత్రికేయుల ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఇలాంటి పురస్కారాలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని టీయూజేఎస్ అధ్యక్షులు ఎంఎం రహమాన్, సంఘం ప్రధాన సలహాదారులు ఎండి మునీర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖదీర్, గోపి, సుభాన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. డా.ఏ ఎస్ రావు నగర్ లోని జామా మస్జిద్ ఏ మహమ్మదీయ లో లయన్ మహమ్మద్ రియాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పార్టీ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ముప్పై రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో నిష్టగా రంజాన్ మాసాన్ని జరూపుపుకుంటారని ముస్లిం సోదర సోదరీ మనులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సెక్రటరీ కుమారస్వామి, ఎస్ ఏ రహీమ్, రాజీ రెడ్డి, భాషా, కరీం, అబ్దుల్ ఘనీ, బషీర్, హఫీజ్ మహమ్మద్ ఇక్బాల్, నాజుద్దీన్, బి యెన్ ఖాన్, మహమ్మద్ ఘౌసుద్దీన్ కాలనీ ప్రెసిడెంట్ తిలక్, సెక్రటరీ సోమయ్య చారి, రాజమల్లు, లయన్ నాగన్న, లయన్ రాజు, లయన్ నాగేంద్ర ప్రసాద్ మరియు కాలనీ వాసులు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలపై సమీక్ష సమావేశం

**● పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ యువతకు చేసిందేమీ లేదు ● యువతకు 3 నెలల్లో 30వేల ఉద్యోగాలు : బండి రమేష్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 3 నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చి యువత స్థితిగతులను మార్చి మాట తప్పని ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం సిఎం నివాసంలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో రేవంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెలల్లో అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల, అన్ని మతాల ప్రజలను కలుపుకొని 17కార్పోరేషన్ లు ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణలో సమసమాజం స్థాపనకు సిఎం రేవంత్ కృాఎషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పును తప్పులను సరిచేస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం రేవంత్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయకులు తెలంగాణ సంపదను దోచుకుతిన్నారని ధ్వజమెత్తారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి పార్టీ తరఫున ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ ఏకతాటిపై ఉండి గెలిపిస్తామన్నారు. స్థానిక నాయకులకు అండగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేలా చేసిన రేవంత్ కు మల్కాజ్గిరి పార్లమెంటు సీటును గెలిచి బహుమతిగా ఇస్తామన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గొప్పగా పోరాట పటిమ చూపిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు అందర్నీ గుర్తించి గౌరవించాలని పార్టీ, ప్రభుత్వ పదవుల్లో వారికి పెద్దపేట వేయాలని ఈ మేరకు బండి రమేష్ రేవంత్ ను విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజీ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నిబద్ధతతో పని చేసే కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

## భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో భూపతిరెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే కార్యకర్తలకు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరవున గుర్తింపు లభిస్తుందని, ఎల్లవేళలా వారికి పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి పార్టీ కోసం నర్సారెడ్డి భూపతి రెడ్డి చేసిన కృషిని వివరిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో భూపతిరెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని నిర్ణయించినా వారిని అధిక మెజారిటీతో గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ లోని ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.



# ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ బ్యాంకుల ఖాతాలను మోసగాళ్ళకు అందించి,ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు తమనం సురేంద్ర,దామచర్ల నరేష్‌బాబు ఇద్దరుకల్సి ట్రేడింగ్ వ్యాపారాన్ని ప్రారంభించి, దేశంలోని పలు ప్రాంతాల్లో టెలిగ్రామ్ యాప్ ద్వారా సరఫరా చేసిన ఖాతాల డబ్బుల్లో లక్ష రూపాయల లావాదేవీలకుగాను రూ. 1500లు కమీషన్ పద్ధతిలో డబ్బులను మధ్యవర్తులకు నిందితులు అందించి,ఈ భారీ ట్రేడింగ్ మోసానికి పాల్పడ్డారు. టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ,ఫేస్‌బుక్‌వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో పరిచయం చేయబడి,గుర్తు తెలియని వ్యక్తులు, ప్రత్యేకంగా టాస్క్ బేస్డ్ ఇన్వేవెస్ట్‌మెంట్ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే అధిక లాభాలను పొందవచ్చంటూ అమాయకుల్లో లేనిపోని ఆశలు పెట్టించి, కేవలం మూడు నెలల్లో ఈ ఇద్దరు నిందితులు ఏకంగా రూ. 5 కోట్ల మేరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించినట్లు పోలీసుల ధర్యాప్తులో తేలింది. ఎన్.సి.ఆర్.పి. డేటా ప్రకారం వీరిద్దరిమీద దేశంలోని పలు ప్రాంతాల్లో 83 కేసులను నమోదు అయినట్లు,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ సంస్థ చేతిలో మోసపోయిన బాధితులు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ఆశ్రయించగా,క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి ట్రేడింగ్ మోసానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ దాడి కేసును ఏ.సి.పి. జి. శివ మారుతి పర్యవేక్షణలో ,ఇన్‌స్పెక్టర్ మట్టం రాజు ఆధ్వర్యంలో ఎస్.ఐ. శ్రీకాంత్ గౌడ్, ఏ. ఉమా,ఏ. ఎస్.ఐ. కె. రాజ్‌కుమార్,కానిస్టేబుల్ సి.హెచ్. సునీల్‌కుమార్,బి. నరేష్‌గౌడ్,సుదర్శన్,పి. ఆశోక్‌కుమార్, పి. సాయినాథ్, డి. మీనాలు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాలపై మాట తప్ప

- ఏకాభిప్రాయంతో రండి- ఇంటి స్థలాలు పొందండి
- రాజధానిలో, జిల్లాలలోని పాత్రికేయులు అందరికీ స్థలాలు
- జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ మరియు జవహర్లాల్ నెహ్రూ సొసైటీ అంశాల ప్రస్తావన
- తమ సొసైటీ కి కూడా స్థలాలు ఇవ్వాలని లేఖ సమర్పించిన మామిడి సోమయ్య బృందం
- సానుకూలంగా స్పందించిన మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :రాష్ట్రంలో పాత్రికేయులకు త్వరలో ఇంటి స్థలాల ప్రక్రియను ప్రారంభిస్తామని రాష్ట్ర రెవెన్యూ , సమాచార , పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబాదులో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తో పాటు జిల్లాలలో కూడా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు. జవహర్లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ తోపాటు జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి ఇంటి స్థలాలు ఇవ్వాల్సి ఉందని ఆయన చెప్పారు. వివాదరహితమైన అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. సొసైటీలలో మెంబర్షిప్ ఉన్నప్పటికీ, లేనప్పటికీ కమిటీ కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందని, అప్పుడు తమ ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఎప్పుడైనా జర్నలిస్టుల పక్షపాతిగా తాము వ్యవహరిస్తామని కూడా ఆయన చెప్పారు. అసలు ఇంటి స్థలాలు ఏ విధంగా ఇవ్వాలి అనేది జర్నలిస్టులే కూర్చొని ఒక నిర్ణయానికి రావాలని ఆయన హితవు పలికారు.జవహర్లాల్ నెహ్రూ సొసైటీ కోర్టు వివాదం సమసి పోయిందని తనకు సమాచారం ఉందని చెప్పారు. త్వరలోనే ఆ దిశగా దృష్టి సారిస్తామని కూడా స్పష్టం చేశారు .సుమారు 9 ఎకరాల ఖాళీ స్థలం ఉందని, దానిని వెయిటింగ్ లిస్టులో ఉన్న జర్నలిస్టులకు కేటాయించాలని ది జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నాయకులు వుప్పు వీరాంజనేయులు , గోపరాజు కోరారు. ఆ సొసైటీ కి సంబంధించిన పూర్వాపరాలను గోపరాజు మంత్రి దృష్టికి తెచ్చారు. వివాద రహితంగా ఉన్న 9 ఎకరాల స్థలాన్ని తమ సొసైటీ కేటాయించాలని కోరారు.గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని వీరాంజనేయులు మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం తరవున నిర్ణయాలు తీసుకోవడంలో పొరపాట్లు జరిగితే దాని ప్రభావం పాత్రికేయుల భవిష్యత్తుపై ఉంటుందని ఆయన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తేవడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపులో పారదర్శకంగా వ్యవహరిస్తామని అన్నారు. హైదరాబాదులో హౌసింగ్ సొసైటీలు ఉన్నప్పటికీ జిల్లాలలో తాము వెళ్ళినప్పుడల్లా స్థానిక విలేకరులు తమను నిలదీసే పరిస్థితి ఉందని కూడా ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇంటి స్థలాల విషయాన్ని పరిష్కరించే విషయంలో



త్వరలోనే చొరవ తీసుకోవాల్సిందిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మంత్రి కోరారు .ప్రభుత్వం తరఫున స్థలాలను కేటాయించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని ,ఏకాభిప్రాయంతో పాత్రికేయులు ఇంటి స్థలాలకు సంబంధించి తమ వద్దకు ప్రతిపాదనలతో రావాలని చెప్పారు. ఇంటి స్థలాల విషయానికి త్వరలోనే ముగింపు పలకాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ తరవున తమ సొసైటీకి ఇంటి స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య, రామచంద్రరావు, బసవపున్నయ్య తదితరులు కోరారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంగీత నాటక అకాడమీ చైర్మన్ పుంజాల

# అలేఖ్యను అభినందించిన బీసీ నేతలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మున్నూరు కావు ముద్దుబిడ్డ డాక్టర్ పుంజాల వినయ్ సతీమణి, మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ గారి కోడలు, పుంజాల అలేఖ్య సంగీత నాటక అకాడమీ చైర్మన్ గా నియమితులయ్యారు, ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, అవినాష్, శ్రీకాంత్, బాబు టింకు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ పుంజాల అలేఖ్య అక్క మీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మీరు కోరుకున్నవన్నీ ఆ భగవంతుడు నెరవేర్చాలని శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# ఎంఎన్‌జె ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహాతోకల్సి సందర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర,నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి. నేతలు,ఆసుపత్రి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవాని కాలనీ శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్-శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవానికాలనీలోగల శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ఆధ్వర్యంలో షిర్డీసాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ ,శ్రీనివాస్ అనే భక్తులు స్వామివారికి అభిషేకం,కాకడా హారతి,మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు ప్రత్యేకంగా అన్నదన కార్యక్రమం జరిగింది.